# కర్నూలు | నంద్యాల వార్త

7 ఆగస్టు 2025 గురువారం పేజీలు 4

## వైభవంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి.. అలయ పున:ప్రతిష్ట

**- ముఖ్యఅతిధిగా పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ నంద సరస్వతి**

**- పీఠాధిపతిని, అమ్మవారిని దర్శించుకున్న టీజీ వెంకటేస్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



**వెలుగోడు, ఆగష్టు6, ప్రభాతవార్త**

వెలుగోడు పట్టణంలోని వెలసిన శ్రీ వాసవీ కన్నకా పరమేశ్వరీ దేవి అలయ పున:ప్రతిష్ట మహోత్స వ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా అలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. సోమవారం నుండి అలయ పున:ప్రతిష్ట కార్యక్రమాలను అలయాన్ని ప్రత్యేక విద్యుత్తు కాంతులతో భారీ జనసంద్రమైన భక్తుల నడుమ వైభవంగా కొనసాగాయి. అర్యవైశ్య ఇంటి ఇలవేల్పు అయిన అమ్మవారిని దర్శించుకోవడానికి వెలుగోడు చుట్టు ప్రక్కల ప్రాంతాలతో రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలిరావడం వెలుగోడు పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. బుధవారం ముఖ్య అతిధిగా పెనుగొండక్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞనంద సరస్వతీ (బాలస్వామి), కుడా చైర్మన్, తెదేపా మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కమిటీ అధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభ హారతితో మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రజ్ఞానంద సరస్వతీ భక్తులకు ఉద్దేశించి దైవ ప్రవచనాలు చేశారు. అమ్మవారికి ప్రత్యే యక పూజా కార్యక్రమం నిర్వహించారు. టీజీ వెంకటేష్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు అమ్మవారి, ప్రజ్ఞానంద సరస్వతీ అశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం వెలుగోడు పట్టణానికి చెందిన సుమారు 400 మంది అర్యవైశ్య అడపడుచులకు ఒడి బియ్యం కార్యక్రమం లాలం మాధవి మరియు కార్యవర్గ సభ్యుల అధ ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం అలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్యాంసుందర్ గుప్తా, గౌరవ అధ్యక్షులు నాగమహేష్, అర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగేంద్ర, కందే శ్యామ్‌సుందర్ లాల్, వెలుగోడు అర్యవైశ్య కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల, సుంకులాపరమేశ్వరి.. ధ్వజస్తంభ ప్రతిష్ట

**క్రిష్ణగిరి, ఆగస్టు6, ప్రభాతవార్త :**

మండల పరిదిలోని బాపనదొడ్డి గ్రామంలో సీతారాముల, సుంకులాపరమేశ్వరి, ధ్వజస్తంభ, బొడ్రాయి ప్రతిష్ట బుధవారం రోజు అత్యంత వైభవంగా జరిగాయి. వేకువ జాముననే విగ్రహామూర్తులకు ప్రాత కాలపూజ నిర్వహించారు. గ్రామనిర్భంధనం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో విగ్రహ ధ్వజస్తంభ దాత కె.యి కుటుంభసభ్యులు మాజీ జెడ్.పి.టి.సి కె.యి జయన్న, జయమ్మ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం 11.15 నిమిషముకు విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్టను వేద మంత్రోఛ్ఛరణ చదువుచుండగా నిర్వహించారు. ఈ వేడుకలను గ్రామంలోని చిన్న, పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఉత్స వాలను తిలకించారు. ఈ ఉత్స వాలను ఉత్స వ కమీటీసభ్యులు, గ్రామపెద్దలు పాల్గొని అన్ని ఏర్పాట్లను చేశారు. ఉత్స వాల్లో పాల్గొనే భక్తులకు తీర్థప్రసాద విక్రయాలు అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.



## కంచే..చేను మేస్తే..!

**ఆయనో మండల వ్యవసాయ శాఖ అధికారి.. రైతులకు అవసరమైన సూచనలు, మెళకువలు నేర్పి.. సాగుకు దన్నుగా ఉండాల్సిన ప్రతినిధి. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించేందుకు దుకాణాలను పర్యవేక్షించాల్సిన భాద్యత అతడిదే..కంచే చేను మేసిన చందంగా వ్యవరిస్తున్నాడు సదరు అధికారి. దుకాణాల నుంచి అందుతున్న మామూళ్ల మత్తులో రైతు ప్రయోజనాలు మరిచాడు. నకిలి విత్తనాలు, పురుగు మందులు, రైతులకు అధిక ధరలకు ఎరువులు విక్రయాలు జరుగుతున్నా.. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు విమర్శలకు తావిస్తుంది.తనిఖీల పేరుతో దుకాణాలకు వెళ్లి అక్కడ ఉన్న పురుగు, విత్తనాల ప్యాకెట్లను తీసుకొని వివిధ అనుమతులతో వారిని భయబ్రాంతులకు గురి చేసి వారిని కార్యాలయంకు రప్పించి ఏవరికి తెలియకుండా వసూళ్లు చేసుకుంటున్నట్లు పట్టణం మొత్తం కోడై కూస్తుంది. అంతే కాకుండా ఈ మధ్యనే విజిలెన్స్ అధికారులు పలు దుకాణాలపై తనిఖీలు చేసి బిల్లులు లేని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల అమ్మకాలు నిలిపివేయడం జరిగింది. అయితే అధికారి మాత్రం వాటిని అడ్డుపెట్టుకొని వ్యాపారుల నుండి లక్షల రూపాయలు వసూళ్లు చేసినట్లు సమాచారం. దీంతో ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖలో మరో వసూల్ రాజా పుట్టుకొచ్చాడని రైతులు చర్చించుకుంటున్నారు.**

- **వ్యవసాయ శాఖలో వసూల్..రాజా**
- **పైసలివ్వనిదే.. ఫైల్ కదలదు..?**
- **తనిఖీల పేరుతో వసూళ్ల పర్వం**
- **గుట్టు చప్పుడుగా బయో మందులు..?**
- **పట్టించుకొని జిల్లా అధికారులు**





• వివరాలు 2లో

**కర్నూలు ఆగస్టు06, ప్రభాతవార్త ప్రతినిధి :** పైసలివ్వనిదే.. ఫైల్ కదలదా..? ఎమ్మిగనూరు పట్టణంలో పురుగు, ఎరువులు, విత్తనాల దుకాణాలు కోకొల్లలుగా వెలిశాయి. ఏళ్ల తరబడి ఈ వ్యాపారం జోరుగానే సాగుతోంది. పట్టణ రైతులే కాకుండా ఎమ్మిగనూరు నియోజక వర్గంలోని ఆయా గ్రామాల రైతులు విత్తనం వేయాలన్నా, ఎరువులు వేయాలన్నా, పురుగు మందు పిచికారి చేయాలన్నా ఎమ్మిగనూరులో వెలసిన పురుగు, ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. ఈనేపథ్యంలో దుకాణాల యాజమాన్యం అధికారులకు గుడ్ విల్ కింద ఏటా ఎంతో కొంత ముడుపులు ముట్ట జెప్పాలనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆనవాయితీ ఏళ్ల నుంచి కొనసాగుతూ వస్తుందని కొంతమంది ఎరువులు దుకాణ యాజమాన్యులే వాపోతున్నారు. అయితే ప్రస్తుత అధికారి కూడ గతంలో ఇక్కడ విధులు నిర్వహించి వెళ్లిన అధికారుల మాదిరిగా కాకుండా ఈ సారు భళే హుషారు అంటున్నారు ప్రజలు. వారి వ్యాపారాలను బట్టి, దుకాణం బట్టి అధికారి ఏ, బి, సి అని కేటగిరిల వారిగా విభజించి మరి ఆయా దుకాణాల నుంచి వేల రూపాయల నుంచి లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా కార్యాలయంలో ఏ దస్త్రం కదలాలన్నా ముడు పుల్లేనిదే పని పూర్తికాదని పలువురు చర్చించు కుంటున్నారు. కొత్తగా లైసెన్స్ కావాలన్నా, రెన్యూవల్ చేయాలన్నా ఆ అధికారికి వేల రూపాయలు అందించనిదే కుదరదని సదరు అధికారి తెగేసి చెబుతు న్నాడని సమాచారం. అంతేకాదు నేరుగా డబ్బులు వసూలు చేస్తే ఎక్కడ ఏసిబి అధికారులకు పట్టుబడుతామో అనే భయంతో వసూళ్ల పర్వాన్ని వివిధ పద్దతుల్లో సాగిస్తు న్నట్లు సమాచారం. దుకాణాల బిల్లులకు సంబంధించి పుస్తకాల సంతకాలు చేయాలన్నా, పిసి సర్టిఫికేట్ కావాలన్నా, లైసెన్సు లు ఒకరి పేరు మీద ఉండి మరో వ్యక్తి దుకాణం నడుపుకుంటే వారి నుంచి కూడ వసూల్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



### ఆపసోపాలు.. అంగన్‌వాడీల యాప్‌లు..!

- చరవాణిలో యాప్‌ల చరమగీతం..
- సామర్థ్యంలేని చరవాణిలతో సతమతం..
- చరవాణీలను వెనక్కిచ్చిన అంగన్‌వాడీలు..

"ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు యాప్‌లతో పనిలేకుండా చేస్తామని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చాక మాట మార్చారు..పాత ఫోన్‌లలోకికొత్త యాప్‌లు ఎక్కించారు..దీంతో ఫోన్‌లు మాత్రం సరిగా పనిచేయకపోవడం అటు ఉంచి యాప్‌లను మాత్రం పెంచేస్తున్నారని అంగన్‌వాడీలుఆవేదన వ్యక్తం చేసారు..గత ప్రభుత్వం ఇచ్చిన సామర్థ్యంలేని చరవాణిలతో సతమతం పడలేమంటూ పాత ఫోన్‌లను ప్రభుత్వానికే అందించేలాసంబందిత్రసీ, శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ కార్యాలయాలకు చరవాణీలను వెనక్కి ఇచ్చారు..దీంతో టిహెచ్‌ఆర్, బాల సంజీవని, ముఖ హాజరు తదితరాలను మాన్యువల్ గానే నిర్వహిస్తున్నారు"..

2లో

**కోసిగి, ఆగస్టు 6, ప్రభాతవార్త**

పాత ఫోన్లలో కొత్త యాప్‌లు అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త కష్టాలను తెచ్చిపెట్టాయి.. ఎని ్నకల ముందు అంగన్‌వాడీలకు యాప్‌లతో పనిలేకుండా చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మాట మార్చారు.. గతంలో ఉన్న యాప్‌లకు తోడు..

## మహిళలకు అండగా..'శక్తి'..!

- ఎమ్మిగనూరు నియోజకవర్గం అంతటా"'శక్తి' టీంలు
- మహిళలు, బాలికలతో తప్పనిసరిగా యాప్‌లు డౌన్‌లోడ్
- విరివిగా అవగాహన సదస్సులు
- ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ భార్గవి

**మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిన శక్తి యాప్ ద్వారా పోలీసులు అండగా నిలవాలని ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ భార్గవి ఆదేశించారు. ఏపి ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ డౌన్లోడ్, ఇన్స్టాలేషన్, ఫీచర్లపై నూత నంగా బాధ్యతలు చేపట్టి డిఎస్పీ కార్యాలయంలో సమీక్షించారు. శక్తి యాప్‌లోని ఫీచర్లు, అవి ఎలా ఉపయోగపడతాయో డిఎస్పీ భార్గవి వార్త దినకపత్రికకు తెలిపిన వివరాల మేరకు.**

2లో

**ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 06 ప్రభాతవార్త:**

**- ఫోన్ ఊపినా పోలీసులు వస్తారు..!**

అత్యవసర పరిస్థితులు, ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోని ఎస్ఓఎస్ ఆప్షన్‌పై నొక్కితే, వెంటనే 10 సెకన్ల నిడివిగల వీడియో, ఆడియో ఆటోమేటిక్‌గా రికార్డై ఘటనా స్థలం లోకేషన్‌తో సహా పోలీసు కంట్రోల్ రూమ్‌కు వెళ్లిపోతుంది. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారు. యాప్ సెట్టింగ్స్‌లోని హ్యాండ్ గెస్చర్ అనే ఆప్షన్ ఆన్ చేసి, ఎస్ఓఎస్ బటన్ నొక్కలేని పరిస్థితుల్లో ఉన్నా సరే, ఫోన్ అటూ ఇటూ గట్టిగా ఊపినా పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరుతుంది.

**-సేఫ్ ట్రావెల్..! :** మహిళలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో యాప్‌లోని 'సేఫ్ ట్రావెల్' ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి. అందులో న్యూ ట్రాక్ రిక్వెస్ట్ లోకి వెళ్లి బయల్దేరిన ప్రాంతం, గమ్యస్థానం వివరాలు, వెళ్తున్న వాహనం నంబరు తదితరాలు ఎంటర్ చేయాలి. వాహనాన్ని, అది వెళ్లే మార్గాన్ని పోలీసు కంట్రోల్ రూం నుంచి గమనిస్తారు. వాహనం నిర్దే శిత మార్గం లో కాకుండా వేరే మార్గంలో వెళ్తుంటే, వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి, ఆమెను కాపాడతారు.

**- స్టేషన్‌కు వెళ్లకుండానే కంప్లైంట్..! :** మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసు స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఈ యాప్ ద్వారా కంప్లైంట్ చేయొచ్చు. గివ్ ఏ కంప్లైంట్ విభాగం లోకి వెళ్లి, అందులో సంబంధిత జిల్లా, పోలీసు స్టేషన్‌ను ఎంపిక చేసుకోవాలి. ఫిర్యాదు చేస్తున్న అంశంతో పాటు మీ వివరాలను ఎంటర్ చేయాలి. కాగితంపై రాసిన లేదా టైప్ చేసిన కంప్లైట్‌ని అప్‌లోడ్ చేయాలి. అనంతరం పోలీసులు దానిని పరిశీలించి మిమ్మల్ని సంప్రదిస్తారు. వేధింపులు, గృహహింస, అత్యాచారం. లైంగిక దాడులు, మానవ అక్రమ రవాణా, బలవంతపు వివాహాలు, బాల్య వివాహాలు, కిడ్నాప్, సైబర్ బుల్లీయింగ్, ఫోటో మార్ఫింగ్ తదితర నేరాలపై కంప్లైంట్ చేయొచ్చు.

**-డిఎస్పీ భార్గవి ఏమన్నారంటే..! :**



మహిళా రక్షణకు అత్యాధునిక సాంకేతిక ఫీచర్లు శక్తి యాప్‌లో ఉన్నవి. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ప్రతీ ఒక్క మహిళ ఫోన్లో శక్తి యాప్‌ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో ఎమ్మిగనూరు పోలీసుల తక్షణ సహాయం పొందాలి. శక్తి యాప్‌ను ఇప్పటికే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చాలామంది డౌన్‌లోడ్ చేసుకున్నారు.

- ఇంటర్నేషనల్ ఉమెన్స్‌డే సందర ్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మహిళల రక్షణకు ప్రారంభించిన శక్తి యాప్‌ను ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ప్రతి మహిళ, బాలికలు తమ ఆండ్రాయిడ్ ఫోన్లలో డాన్ లోడ్ చేసుకుని, వివరాలను నమోదు చేసుకోవాలి.

- దీని ద్వారా మహిళలపై జరిగే అత్యాచారాలు, వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి వాటిని నివారించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

- ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్ఓఎస్ బటన్ నొక్కితే, వారు ఉన్న లోకేషన్ వివరాలు దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు, డయల్ 112 కాల్ సెంటర్‌కు చేరుతుంది.

- వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకుని వారికి రక్షణ కల్పించే విధంగా తగిన చర్యలు చేపట్టడం జరుగుతుంది.

## నల్లమల చెంచు గిరిజనుల హక్కులను తుంగలో తొక్కుతున్న.. అటవీశాఖ..!

**: సాగుకు పొలాలు ఇచ్చింది ప్రభుత్వమే.. అడ్డుకుంటుంది ప్రభుత్వమే..**

**: చదరంపెంట చెంచు గూడెంలో అటవీశాఖ, గిరిజనుల మధ్య వాగ్వాదం**

**: వన్యమృగాల నుంచి పంటలను కాపాడుకునేందుకు కంచెను తొలగించే ప్రయత్నంలో అటవీశాఖ**

**: రెండు శాఖల మధ్య నలిగిపోతున్న చెంచు గిరిజనులు**

**: పొలాలకు వేసుకున్న కంచెను తొలగించకపోతే చర్యలు తప్పవు అంటున్న అటవీశాఖ**





**ఆత్మకూరు, ఆగష్టు06, ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో నివశించే చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం గత ప్రభుత్వాలు రైతన్నలుగా సాగు చేసుకనేందుకు చెంచులకు ఆర్వోఎఫ్ఆర్వో క్రింద పట్టాలు, పాసుపుస్తకాలు అందించి వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారు. భూములో సాగు చేసుకుంటున్న చెంచు గిరిజనులకు తమ పంటలు చేతికి వచ్చే సమయంలో వన్యమృగాలు, అడవి పందులతో పాటు ఇతర అటవీ జంతువులు దాడి చేసి చేతికి వచ్చిన పంటలను నాశనం చేస్తున్న వన్యప్రానుల నుంచి రైతులు సాగు చేసిన పంటలను కాపాడుకునే విదంగా అటవీశాఖ ఆద్వర్యంలో చెంచు గిరిజన రైతన్నల పంట పొలాలకు కంచె వేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలోనే కొన్ని గూడెలలో అటవీశాఖ అధికారులు చెంచు గిరిజనుల హక్కులను కాలవాస్తూ అడుగడుగున గిరిజనులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో నివశిస్తున్న చెంచు గిరిజనులకు ఏ కష్టం వచ్చిన ఐటిడిఏ అధికారులను ఆశ్రయిస్తారు. ఆశాఖ ద్వారా చెంచు గిరిజనులకు అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఇతర సబ్సీడి రుణాలు, భూ పంపిణి పథకం పలు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది. నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల పరిధిలోని చదరంపెంట చెంచు గూడెంలో రెండు రోజుల క్రితం ఆత్మకూరు అటవీశాఖ అధికారులకు చెంచు గిరిజనుల మధ్య వాగ్వాదం, ఘర్షణ వాతవరణం నెలకొంది. బుదవారం సోషల్ మీడియాలో చెంచు గిరిజనులు, అటవీశాఖ అధికారుల మధ్య జరిగిన కొన్ని వీడియోలు వైరల్ అయ్యాయి. ఆర్వోఎఫ్ఆర్ క్రింద సాగు చేసుకుంటున్న భూములకు రాత్రివేళ సమయంలో తమ పంటలను వన్యప్రానుల నుంచి కాపాడుకునేందుకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ గిరిజన పంట పొలాలకు కంచెను ఏర్పాటు చేసుకున్నారు. అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా మీ పంట పొలాలకు ఎలా కంచెను వేస్తారు. అటవీశాఖ సిబ్బంది మహిళలు, పెద్దఎత్తున్న ఆందోళన చేశారు. నల్లమల అటవీ ప్రాంతంలో నివశించే చెంచు గిరిజనులకు అటవీశాఖ అడుగడుగున నిబందనల పేరుతో వారి హక్కులను కాలరాస్తూ ఉంది. ఖరీఫ్ సిజన్‌లో సాగు చేసుకుంటున్న చెంచు గిరిజనుల పంటలకు వన్యమృగాలు, ఇతర జంతువులు రాత్రివేళ సమయంలో తమ పంటలను నాశనం చేసే అవకాశం ఉండడంతో రాత్రిపగలు సమయాలలో వన్యమృగాలు దాడి చేస్తున్నాయనే భయందోళనతో ఉన్నతాధికారుల ఆదేశాలతో తమ పంట పొలాలకు

## మద్యం షాపులకు..నో ట్రాఫిక్ రూల్స్..!

- **ప్రతి షాప్ ముందు ట్రాఫిక్ సమస్యలు**
- **ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవట్లేదా..?**
- **మందుబాబులపై మాత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ కొరడా**
- **మద్యం షాపుల ముందు పార్కింగ్ కు అనుమతులున్నాయా..?**



**కామన్ మెన్ రోడ్డు పక్కన బైక్ పార్క్ చేస్తే... ట్రాఫిక్ పోలీస్ ఫోటో తీస్తాడు... ఇంటికి చలానా పంపిస్తాడు... కట్టకపోతే నడిరోడ్డుపై బండి ఆపుతాడు... ఇది ట్రాఫిక్ పోలీసుల చక్కటి పనితీరు.. ఇందుకు పూర్తిగా వ్యతిరేకమైన మరో కోణం... అదే మద్యం షాపుల ముందు 10 లేదా, 20 అంతకుమించి 30 వాహనాలు ఆగినా ఫోటో తీయరు... కనీసం అక్కడ ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా వాహనాలు పెట్టుకోవాలని హెచ్చరికలు ఇవ్వరు... అదే కామన్ మ్యాన్ అక్కడ మందు తాగి బైక్ పై ముందుకు వస్తే.. డ్రంక్ అండ్ డ్రైవ్ అంటూ కేసులు పెడతారు. మరి ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన విషయంలో కామన్ మ్యాన్ కు.. మద్యం షాపు యజమానికి ఉన్న వ్యత్యాసం.. ఏంటో ప్రతి కామన్ మ్యాన్ ఊహించగలుగుతున్నాడు..**

**కర్నూలు, ఆగస్టు 06, ప్రభాతవార్త :** మద్యం దుకాణాలు ప్రభుత్వ టెండర్లతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. ప్రభుత్వం ఇచ్చిన దుకాణాలు అయినప్పటికీ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందే అనేది జగమెరిగిన సత్యం. మరి ఇక్కడ నిబంధనలు ఎవరు పాటిస్తు న్నారు..? ఎవరు పాటించడం లేదు..? అనే విషయంపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. అసలు మద్యం దుకాణం ఏర్పాటు చేయాలంటే కావాల్సిన నిబంధనలేంటి అనేది ఎక్సైజ్ శాఖ అధికారులు పరిశీలించాలి. అందుకు సంబంధించి వివిధ ప్రభుత్వ విభాగాల అనుమతులు తీసుకోవాలి. అయితే రోడ్డు పక్కనే మద్యం షాపు ఉంటే వ్యాపారం బాగా జరుగుతుందని షాపు యజమాని కోరుకుంటాడు. అదే క్రమంలో అమ్మకాలు బాగా జరిగితే తమ టార్గెట్లు పూర్త యితాయని ఎక్సైజ్ అధికారులు కోరుకుంటారు. ఈ క్రమంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు ఆలోచించడం లేదు. ట్రాఫిక్ కంట్రోల్ చేయాల్సిన పోలీసులు సైతం.. ఎందుకో ఆ విషయం పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు నిత్యము ఇబ్బంది పడుతున్నారు. మద్యం షాపుల వలన ప్రజలు ప్రత్యక్షంగా ఇబ్బంది పడే విషయం ట్రాఫిక్ సమస్య. సదరు మద్యం షాపులకు పార్కింగ్ స్థలం లేకపోయినా అధికారులు అనుమతించడమే సమస్య. ఒక మద్యం షాపులో మద్యం కొనేందుకు వచ్చారంటే ఐదు నుంచి పది నిమిషాల్లో వెళ్ళిపోతాడు అంటే అక్కడ బైక్ పెట్టడం వల్ల లేదా ఇతర వాహనం పెట్టడం వలన పెద్దగా సమస్య ఉండదు. కానీ లోపల సిట్టింగ్ రూమ్ ఉంటే అక్కడికి వచ్చిన మందుబాబు అక్కడ మందు తాగి వెళ్లాలంటే కనీసం గంట నుంచి రెండు గంటల సమయం పడుతుంది. అంతసేపు రోడ్డుపైనే పార్కు చేసిన వాహనం అలాగే ఉంటుంది. అలా ఒక షాపులో మధ్యాహ్నము రాత్రి సమయంలో పది నుంచి 30 మంది మందుబాబులు సిట్టింగ్ రూములలో మందు కొడుతుంటారు. దీంతో ప్రతి షాపు ముందు పది నుంచి 30 వాహనాలు ట్రాఫిక్ ఇబ్బంది కలిగేలా రోడ్డుపై పార్క్ చేసి ఉంటారు. సరే రెండు గంటల తర్వాత వాహనం తీస్తారు అనుకుంటే.. అప్పుడు మద్యం మత్తులో వాహ నాన్ని ఎలా అంటే అలా అడ్డగోలుగా రోడ్డుపై నడుపుకుంటూ ముందుకు వెళతారు. వారి అడ్డగోలుతనాన్ని పట్టించుకోకుండా ఎదురుగా వచ్చే వాహనాలే అడ్డం వచ్చాయంటూ తిడు తుంటారు. అప్పటికే సగం రోడ్డుపై మద్యం షాపు సంబంధించిన వాహనాల పార్కింగ్ ఉంటుంది. మిగిలిన సగంలో...

• వివరాలు 2లో

### మాజీ మంత్రి బుగ్గన కుమారుడి వివాహవేడుకలకు.. వెళ్లి వస్తూ ఆటో బోల్తా..!

**- 22 మందికి గాయాలు..ఇద్దరికి తీవ్రగాయాలు..**

**- వెల్దుర్తి సిహెచ్‌సిలో వైద్యసేవలు..5గురిని 108 అంబులెన్స్‌లో కర్నూలు జిజిహెచ్‌కు తరలింపు..**



**వెల్దుర్తి, ఆగష్టు6, ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కుమారుని వివాహ వేడుకలకై బేతేంచర్ల మండలం యంబాయి రుద్రవరం గ్రామానికి చెందిన ప్రజలు డోన్ పట్టణ శివారులో జాతీయరహదారి ప్రక్కన దత్తాత్రేయ ఆలయ సమీపంలో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. వివాహ వేడుకల అనంతరం వారు ట్రాలీ ఆటోలో వెల్దుర్తి, రామళ్లకోట మీదుగా వారి స్వగ్రామమైన రుద్రవరానికి వెళ్లేందుకు బయలుదేరారు. అయితే వారు ప్రయాణిస్తున్న ఆటో కర్నూలు జిల్లా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెల్దుర్తి పట్టణ సమీపంలోని రైల్వే గేట్ వద్దకు రాగానే జాతీయరహదారిపై ఆ ఆటో టైరు పేలిపోవడంతో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ఆ ఆటోలో ప్రయాణిస్తున్న వారు ఒకరిపై ఒకరు ఆటో కింద కొందరు రోడ్డుపై కొందరు కిందపడ్డారు. దాదాపు 26 మందికి గాయాలు అయినట్లు తెలిసింది. ఇదే దారిలో వెళ్తున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తమ వాహనాన్ని ఆపి క్షతగాత్రుల వద్దకు చేరుకొని పరిస్థితిని తెలుసుకున్నారు. ఆమె 108 అంబులెన్స్‌కు ఫోన్ ద్వార రోడ్డు ప్రమాద సమాచారం ఇచ్చి తీవ్రగాయాలపాలైన వారిని వెల్దుర్తి వైద్యశాలకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. మిగతా వారందరు వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలకు చేరుకున్నారు. వీరికి వైద్యుల పర్యవేక్షణలో వైద్యసిబ్బంది చికిత్స చేశారు. అనంతరం వీరిలో తీవ్రగాయాపాలైన బాలరాజు (నడుమునొప్పి), చంద్రశేఖర్(తలకు) గాయం కాగా వీరితో పాటు మరో నలుగురు నాగేశ్వరరావు, గోవిందు, పుల్లయ్య, దిలీప్‌లను సైతం మెరుగైన చికిత్సకై 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీదేవి ఎడమచేతికి రక్తగాయం కాగా, బాలమద్దయ్య ఎడమ చేతికి, దిలీప్ కాలికి గాయాలు అయ్యాయి.

# ఆపసోపాలు..అంగన్‌వాడీల యాప్‌లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** బాలసంజీవని 2.0 వర్షన్‌తో పని భారం మోపారు.. యాప్ కష్టాలతో అటు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇటు చిన్నారులు సతమతమయ్యారు.. ఈ అవస్థలు మాకొద్దు బాబో అంటూప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నా ఆలకించే వారు కరువయ్యారు..అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు రేషన్ సరుకులను మరింత పకడ్బందీగా పంపిణీ చేయాలంటూ ప్రభుత్వం యాప్‌లోమార్పులు, చేర్పులు చేసింది.. అప్పటి నుంచి అంగన్‌వాడీలకు యాప్ కష్టాలు మొదలయ్యాయి.. కర్నూలు జిల్లాల 3,558 కేంద్రాలున్నాయి..ఇందులోసుమారు 3,450 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేస్తుంగా వీటి పర్యవేక్షణకు సీడీపీవోతో పాటు సూపర్‌వైజర్లు విధులు నిర్వర్తిస్తున్నారు..

అంగన్‌వాడి కేంద్రాల బలోపేతం, కార్యకర్తలు, ఆయాల న్యాయమైన డిమాండ్లు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించి అన్ని విధాలా ఆదుకుంటామని ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఎన్నో హామీలిచ్చారు.. అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలుపూర్తి చేయలేదు.. అంతేకాకుండా యప్‌ల పేరుతో తమపై పనిభారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యప్‌లుమొబైల్ ఫోన్‌లలో ఇన్‌స్టాల్ కాక అంగన్‌వాడీలు అవస్థలు పడుతున్నారు..యాప్‌ల నిర్వహణలో ఉన్న సమస్యలను పరిష్కారించకుండా లబ్దిదారులకుసరుకులు పంపిణీ చేయాలని ఒత్తిడి చేస్తుండడంతో కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.. ప్రభుత్వం తాజాగా బాల సంజీవని 2.0 వర్షన్‌తో కొత్తయాప్‌ని అందుబాటులోకి తీసుకొచ్చింది.. ఈ యాప్‌లో వర్కర్లు, హెల్పర్లు, ఫోటో క్యాప్చర్ చేసి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంపంపిణీ చేయాల్సి ఉంది.. అయితే తరుచుగా సాంకేతిక సమస్యలు తలెత్తుతుండడంతో అంగన్‌వాడీలు పాషకాహార పంపిణీలో నానా ఇబ్బందులు పడుతున్నారు..కొత్తగా అమల్లోకి వచ్చిన యాప్ సక్రమంగా పనిచేయకపోవడంతో కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకుకుట్ర పన్నుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఒక్కో పనిని మూడు యాప్‌లలో వివరాలా అప్‌లోడ్ చేయాల్సి ఉండటం, యాప్‌లు సాంకేతికలోపం కారణంగా పనిచేయకపోవడంతో అవస్థలు పడుతునా న్నరు..

అంగన్‌వాడీ కార్యకర్తల వేతనానికి ఫేస్ యాప్(ముఖ చిత్రం)ముడి పెట్టారు.. దీంతో ఫేస్ యాప్ వేసిన రోజులకు మాత్రమే వేతనం వస్తుంది..సాంకేతిక సమస్యల తలెత్తి ఆ రోజు యాప్‌లో నమోదు కాకపోతే వేతనం కట్ అవుతుంది.. ప్రభుత్వం కోరిన సమాచారాన్ని యాప్‌ల ద్వారా ఇవ్వడం,రికార్డులు రాయడం, టేక్ హోమ్ రేషన్ పంపిణీ, ప్రతి నెలా 1వ తేది నుండి 5వ తేది వరకు పిల్లల బరువులు పరిశీలించడం వంటి విధులు నిర్వర్తిస్తున్నారు..ఇవే కాకుండా ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావాలని తమపై పనిభారం మోపుతున్నారని ఆందోళన చెందుతున్నారు.. ప్రతినెల రూ. 11,500 గౌరవ వేతనంతో నెలంతా తమతో చాకిరి చేయిస్తున్నారని మండి పడుతున్నారు..కేంద్రాలను శుభ్రం చేయడం, ప్రీస్కూల్ పిల్లలకుపౌష్టికాహారం వండిపెట్టడం, వంటపాత్రలు కడగడం, పిల్లల వాష్ రూమ్ శుభ్రం చేయడం వంటి పనులు ఆయాలు చేస్తున్నా వారికి నెలకు కేవలం రూ. 7 వేలు మాత్రమే ఇస్తున్నారు..

రేషన్ సరుకులు, ఇతర వస్తువులు అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకున్నాక ఒకసారి, లబ్దిదారులకు పంపిణీ చేసే సమయంలో మరోసారి పోషణ ట్రాకర్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.. చరవాణల సామర్థ్యం సరిపోకపోవడంతో వివరాలను నమోదుకు ఆటంకాలు ఏర్పడ్డాయి.

**చరవాణిలను వెనక్కి ఇచ్చేసిన అంగన్‌వాడీలు:-**

జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సంబందించిన కార్యకర్తలు గత సోమవారం ఆయా ప్రాజెక్టుల సీడీపీవోల కార్యాలయాలకు వెళ్లి సెల్‌ఫోన్‌లనుతిరిగి ఇచ్చారు..తమ ఫోన్లులు సరిగా పనిచేయడం లేదని, 2 జీబీ అలాగే నెట్‌వర్క్ కూడా సరిగా లేని సిమ్‌లు ఇవ్వడంతో అన్‌లైన్‌లో వర్కు చేయడం కష్టతరమైందని వారు అన్నారు..అయితే పనులన్నీ రికార్డుల ద్వారా మాత్రమే చేస్తామని తెలుపుతున్నారు

# నల్లమల చెంచు గిరిజనుల హక్కులను తుంగలో తొక్కుతున్న.. అటవీశాఖ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కంచెను ఏర్పాటు చేస్తున్నారు. అటవీశాఖ, ఐటిడిఏ అధికారుల మధ్య చెంచులు నలుగుతున్న విషయం ఎందుకు ఉన్నతాధికారులు గమనించలేక పోతున్నారు.

**చెంచుల సాగుకు పొలాలు ఇచ్చింది ప్రభుత్వమే.. అడ్డుకుంటుంది ప్రభుత్వమే..!**

గత ప్రభుత్వాలలో నల్లమల చెంచు గూడెంలో నివశించే గిరిజనులకు రైతన్నలుగా తమ పంటలను సాగు చేసుకునేందుకు అటవీహక్కుల నిబందనల మేరకు ఆర్వోఎఫ్‌ఆర్ క్రింద పట్టాలు, పాసుపుస్తకాలు అందించారు. చెంచుల సాగుకు పొలాలు ఇచ్చింది. ప్రభుత్వమే... వారి అభివృద్ధిని అడ్డుకుంటుంది ప్రభుత్వమే.. రెండు శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో గిరిజనులకు అటవీశాఖ అధికారుల నుంచి పొంచి ఉన్న పెను ముప్పుగా మారిందని చెప్పవచ్చు. శ్రీశైలం నియోజకవర్గంలోని బైర్లూటి, నాగులూటి, అమలాపురం, ఇందిరేశ్వరం, కొట్టాలచెరువు, నల్లకాల్వ ప్రాంతంలోని రుద్రకోడూరుతో పాటు పెచ్చెర్వు, చదరంపెంట, పాలెంచెరువు, ఎర్రమఠంతో పాటు పలు చెంచు గూడెలకు పట్టాలు అందించి సాగుకు ప్రభుత్వాలు బాటలు వేశారు. ఒకవైపు వర్షాలు లేక చెంచుల అభివృద్ధి నేటికి ముందుకు సాగడం లేదు. ప్రభుత్వమే సాగు చేసుకోవాలని పొలాలు ఇచ్చి అదే ప్రభుత్వ అధికారులతోనే చెంచు గిరిజనులపై దాడులు చేయించడం ఎంత వరకు సబబు అని పలు గిరిజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనప్పటికి నల్లమల అటవీ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న చెంచు గిరిజనుల పంట పొలాలకు రక్షణగా వేసుకున కంచెను తొలగించడం అటవీశాఖ అధికారులకు ఎంత వరకు సబబు అని పలు గిరిజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెంచులకు ప్రభుత్వం పొలాలకు ఐటిడిఏ ద్వారా అడవి జంతువుల నుంచి కాపాడుకునే విదంగా రక్షణగా ఉన్న కంచెను తొలగించే విదంగా అటవీశాఖ అధికారులు చేస్తున్న విషయంపై గిరిజనులు ఏమి చేయాలనో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. అభివృద్ధి సంక్షేమం అంటూ గిరిజనులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామని గొప్పలు చెప్పిన అధికారుల మాటలు ఏమైయాంటూ పలువురు చెంచు గిరిజనులు వాపోతున్నారు.

# మద్యం షాపులకు.. నో ట్రాఫిక్ రూల్స్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మందుబాబుల వీరంగం ఉంటుంది దీంతో చాలా మద్యం దుకాణాల ముందు ట్రాఫిక్ సమస్య వస్తూ ఉంది. కర్నూలు నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉంటుంది. ఇక్కడి ట్రాఫిక్ పోలీసులు ప్రజల నుండి చలానాలు వసూలు చేయడంలో చూపించిన ఆసక్తి ట్రాఫిక్ నియంత్రణపై చూపించడం లేదని విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో సిగ్నల్ జంప్ చేశారంటూ ఫోటో తీస్తారు. ఇక రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ అంటూ ఫైన్ వేస్తున్నారు. మరో పక్కన ట్రిపుల్ రైడింగ్ అంటారు.. ఫైన్ వేస్తారు. మరోవైపు లైసెన్స్ లేదంటారు.. ఫైన్ వేస్తారు. ఇదంతా బాగుంది మరి ట్రాఫిక్ నియంత్రణ ఎవరు చేయాలి.. అనే ప్రశ్నకు సమాధానం లేదు. కర్నూలు నగరంలో చాలా దుకాణాలకు పార్కింగ్ స్పేస్ లేదు. కానీ చాలా దుకాణాల ముందు వాహనాలు నిలిపే ఉంటారు. ఇక ప్రధానంగా పార్క్ రోడ్డుకి వెళ్తే పెద్ద పెద్ద షాపులు ఉన్నాయి. వాటికి పార్కింగ్ స్థలం ఉందా.. లేదా అనే విషయం బహిరంగ రహస్యమే. మరి ప్రజలపై ఇన్ని చలనాలు వేసే ట్రాఫిక్ పోలీసులకు సదరు దుకాణాల ఎదుట ఉండే వాహనాల పార్కింగ్ కనిపించదా.. అలా వాహనాలు పార్కింగ్ చేసినందుకు సదరు దుకాణాలు ఎలాంటి చలానాలు చెల్లిస్తున్నారో.. అన్నింటిని మించి కర్నూలు నగర పరిధిలో పదుల సంఖ్యలో ఉన్న మద్యం దుకాణాల ముందు మధ్యాహ్నం ఒక మోస్తారు ట్రాఫిక్ ఇబ్బంది ఉంటే... సాయంత్రం నుంచి రాత్రి వరకు చెప్పలేనంత ట్రాఫిక్ సమస్య ఉంటుంది. మరి ఈ మద్యం దుకాణాలకు పార్కింగ్ స్థలం ఉందా.. అంటే సమాధానం ఉండదు. అక్కడ మద్యం తాగే మందు బాబులను డ్రంక్ అండ్ డ్రైవ్ లో బుక్ చేసే ముందు మద్యం షాపు ముందు వాహనాలు నిలపడంపై ఎందుకు దృష్టి సారించడం లేదు. ఇందులో ఉన్న అసలు రహస్యం ఏమిటి. అయితే మద్యం షాపుల ముందు వాహనాలు అడ్డగోలుగా పార్క్ చేసేందుకు... అనధికారిక అనుమతులు ఉంటాయేమో అనే చర్చ కూడా జరుగుతుంది. అంటే మద్యం షాపుల ముందు అడ్డగోలు పార్కింగ్ ను పోలీసులు పట్టించుకోరా.. ఎందుకు పట్టించుకోరు అని కామన్ మెన్ ప్రశ్నిస్తున్నాడు. ప్రభుత్వ అధికారులు అంటే ప్రజలకు సేవ చేసేవారు అనడంలో సందేహం లేదు. కానీ ప్రజలకు సేవ చేయకుండా.. కేవలం ప్రజల నుండి ఫైన్ లు మాత్రమే వసూలు చేస్తాం.. అనే పద్ధతి సరికాదని... ట్రాఫిక్ నియంత్రణ పక్కాగా చేయాలని అప్పుడే చలానాలు వసూలు చేయాలని పలువురు కోరుతున్నారు.

# కంచే..చేను మేస్తే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఒక అధికారి బదిలీ అయితే మండలంలోని అన్ని దుకాణాలకు సంబంధించిన ముడుపుల వివరాలు భాధ్యతలు తీసుకున్న నూతన అధికారికి చేరుతున్నట్లు సమాచారం. ఈ వసూళ్ల పర్వం ఆ అధికారి యధావిధిగా కొనసాగిస్తున్నట్లు రైతులు చర్చించుకుంటున్నారు. చూసిచూటనట్లు..!వ్యవసాయ శాఖ అధికారులకు మామూళ్లు అందుతున్నందు వల్లనే ఎరువుల, విత్తనాలు, పురుగు మందుల దుకాణాల నిర్వహణ తీరుపై పర్యవేక్షణ నామమాత్రంగా ఉంటోందని రైతు సంఘాల నాయకులు వాపోతున్నారు. ప్రతి సీజన్ లో అన్ని దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ఉన్నాయో లేదో పరిశీలించాల్సిన అధికారులు తూతూ మంత్రంగానే చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాసిరకం విత్తనాలు అమ్ముతున్నా.. అధిక ధరలకు ఎరువులు, పురుగు చూడనట్లు మందులు విక్రయిస్తున్నా.. చూసి వదిలేస్తున్నారన్న చర్చ జోరుగా సాగుతుంది. కైవలం పైపైనే తనిఖీలు నిర్వహించడం, వారిపై కఠిన చర్యలు తీసుకొకపోవడమే వసూళ్లకు ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు అంటున్నారు రైతులు. ఫలితంగా రైతులు ఇటువంటి దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేసి నష్టపోతున్న ఘటనలు ఏటా వెలుగు చూస్తూనే ఉన్నాయి. పట్టించుకోకపోవడం వెనుక అమ్యామ్యాలే కారణమని తెలుస్తోంది. అంతేకాకుండా నేరుగా వ్యవసాయ శాఖ అధికారులు కొంతమంది డిస్ట్రిబ్యూటర్లతో కుమ్మకై వారి వారి బ్రాండ్లను మార్కెట్లో ఎక్కువ విక్రయాలు సాగేలా చొరవ చూపుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. నిషేదిత పురుగు మందుల విక్రయాలు చేయరాదని అలా విక్రయాలు చేసి దుకాణ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేస్తుంటే.. మన ఎమ్మిగనూరులో మాత్రం ఆ అధికారి జిల్లా అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి యధేచ్ఛగా నిషేదిత పురుగు మందుల విక్రయాలు వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న చందంగా విరాజిల్లుతున్నా మన అధికారి మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమోతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వ్యవసాయ శాఖలో వసూళ్ల రాజాపై ప్రత్యేక నిఘా ఉంచి అవినీతికి కళ్లెం వేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# పంటల నమోదుతో రైతుకు ప్రయోజనం

**– ఏఓ ఉషారాణి – పి.కోటకొండలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టిన వ్యవసాయ అధికారులు**

**దేవనకొండ, ఆగస్టు 06, ప్రభాతవార ;**



ఖరీఫ్ సీజన్‌లో పంటలను సాగుచేసిన ప్రతి రైతు పంటల నమోదు చేయించు కోవాలని, పంటల నమోదుతో రైతుకు ప్రయోజనం చేకూరుతుందని మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి తెలిపారు. బుధవారం మండలంలోని పి.కోటకొండ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిరచారు. రైతులు సాగుచేసిన పత్తి, ఆముదం తదితర పంటలను ఆమె పరిశీలించి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పంటల నమోదు వల్ల పంట నష్టపరిహారం, పంటల బీమా, పంటలకు కనీస మద్దతు ధర, సున్నావడ్డీ పంట రుణాలు వంటి ప్రయోజనాలు రైతులు పొందే అవకాశం ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నగదు జమ కాని రైతులు బ్యాంకుకు వెళ్ల ఎన్‌పీసీఐ యాక్టివేట్ చేయించుకోవాలని సూచించారు. ఆముదం పంటను పరిశీలించి పంట లేత దశలో వేపనూనె ఎకరాకు ఒక లీటర్ చొప్పున స్ప్రే చేయాలన్నారు. దీంతో ఆకుల కింది భాగం పెట్టిన గుడ్లు పగిలిపోయి పురుగు అభివృద్ధి చెందదన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఏఈఓలు రంగన్న, మల్లికార్జున, అబ్దుల్‌సలాం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా..'శక్తి'..!

**– ఆకతాయిల ఆట కట్టిస్తాం.. సిఐ శ్రీనువాసులు ఎమ్మిగనూరు టౌన్**



**(మొదటి పేజీ తరువాయి ) :** ఎమ్మిగనూరు పట్టణంలో ఆకతాయిల ఆట కట్టిస్తాం.. మహిళలపై జరుగుతున్న వేధింపులు, దాడులను నియంత్రిస్తాం. మహిళలు, బాలికలకు రక్షణ కల్పిస్తాం. ప్రధానంగా బాలికలు, మహిళలు, చిన్నారుల రక్షణ, భద్రత శక్తి ముఖ్య లక్ష్యం. సెల్‌ఫోన్‌లో యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలి. అత్యవసర పరస్థితుల్లో యాప్ ద్వారా రక్షణ పొందవచ్చు. శక్తి యాప్ పైఎమ్మినూరు పట్టణంలో వివిధ పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మహిళలను చైతన్యవంతులను చేస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు దగ్గర ఉదయం, సాయంత్రం శక్తి టీంలను ఏర్పాటు చేయడం జరిగింది.

# పోలీసుల అదుపులో నకిలీ అయుర్వేద వైద్యుడు

**నంద్యాల, ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధిః**



జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అదేశాల మేరకు నంద్యాల పట్టణం శోభాలాడ్జీలో ప్రతినెల 6వ తేదిన ఆయుర్వేదిక్ మందులు ఎలాంటి అనుమతి లేకుండా 10వ తరగతి చదువుతూ సున్నిపెంటలో ఏవరోతయారుచేసే వాటిని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తుండడంతో బుధవారం ఆయుష్‌విభాగ వైద్యురాలు, పోలీసులు విచారణచేసి వారి వద్ద ఉన్న డబ్బులు, మందులు స్వాధీనం చేసుకున్నారు. విక్రయిస్తున్న ఆయుర్వేద వైద్యుడు, సహాయకురాలును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో దోపిడిని అరికట్టాలని ఆ ప్రాంతంలోకి వచ్చిన రోగులు పేర్కొనడం విశేషం.

# సర్పంచ్‌ను అవమానించిన ఎమ్మెల్యే, టీడీపీ నాయకురాలిపై చర్యలు తీసుకోవాలి

**ఆదోనిలీగల్, ఆగస్టు 06, ప్రభాతవార్త ;**



ఆదోని మండలం ధణాపురం గ్రామంలో సర్పంచ్ చంద్రశేఖర్‌ను అవమాన పరిచిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ రాష్ట్ర నాయకురాలు గుడిసె కృష్ణమ్మలపై ఎస్సీ, ఎస్టీకేసు నమోదు చేయాలని కర్నూలులో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషాను కోరారు. ఈ మేరకు బుధవారం కర్నూలులో న్యాయవాది నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఎన్‌టీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల రాముడు, రాయలసీమ ఇన్‌చార్జి మోపూరు సూర్య, కర్నూలు జిల్లా అధ్యక్షులు కుశలన్నలు మాట్లాడుతూ జూన్ నెల 6వ తేదీన ధణాపురం గ్రామంలో ఏరజల వద్దకు మీ పార్థసారథి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, టీడీపీ నాయకురాలు స్టేజ్‌పైకి సర్పంచ్‌ను పిలిచే క్రమంలో దళితుడని అవమానించారన్నారు. వెంటనే విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# రైతన్నలకు డ్రోన్ పంపిణీ

**హోళగుంద, ఆగస్టు 6, ప్రభాతవార్త ః**



మండల పరిధిలోని పెద్ద గోనేవాళ్ రైతు సేవ కేంద్రం నందు ఎండి హళ్ళి గ్రామానికి చెందిన శ్రీ క్రాంతి వీర సంగోళి రాయన్న డ్రోన్ గ్రూప్కు క్రిసాన్ డ్రోన్ పథకం క్రింద 80 . సబ్సిడి/రాయితీపై కిసాన్ డ్రోన్ను మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదల్ ఏపీ జిబి హెబ్బటం బ్యాంక్ మేనేజర్ ఎ వి చరణ్ కుమార్ రెడ్డి రైతన్నకు డ్రోన్ ను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ఈ పథకాన్ని వ్యవసాయ శాఖ మరియు బ్యాంకులు ద్వారా సంయుక్తంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఎం డీ హళ్లి గ్రామానికి చెందిన గ్రూపు కన్వీనర్ కురువ నాగరాజు, కోకన్వీనర్ కురువ మానేష్ లు 50 అమోంట్ ముందే ఏపీజిబి బ్యాంక్ లో కట్టి తీసుకోవడం జరిగిందన్నారు. కిసాన్ డ్రోన్ వల్ల లాభాలు ప్రభుత్వం 80 సబ్సిడి కింద డ్రోన్లను పంపిణీ చేస్తోందని, ఖీ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. డ్రోన్లతో పంటలకు మందులు పిచికారి చేయడం వల్ల రైతులకు ఖర్చు మరియు సమయం ఆదా అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో, ఏఈఓ విరుపాక్షి, పెద్ద గోనేహాళ్ ఆర్ ఎస్ కె సిబ్బంది రాజేశ్వరి, గ్రామ రైతన్నలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ

**రుద్రవరం, ఆగస్టు 6, ప్రభాతవార్త ః**



రుద్రవరం మేజర్ గ్రామ పంచాయితీలో నిధుల దుర్వినియోగం ఆరో పణలపై ఫిర్యాదులు అందడంతో ఉన్నతా ధికారులు ఒకప్రత్యేక కమిటీని నియమించారు. మొదటిగా పంచాయితీ కార్యదర్శిగా సస్పెన్షన్ వేటు వేశారు. అనంతరం గ్రామ సర్పంచ్‌కు షోకాజ్ నోటీసులు జారీచేసి ఆమె చెక్‌పవర్‌ను రద్దుచేసి ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ చెక్‌పవర్ బాధ్యతలు అప్పగించినట్లు బుధవారం డీజీపివో లలితా బాయి తెలిపారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవకతవకలపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపేందుకు జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక కమిటీని నియమించారని నిధుల దుర్వినియోగంపై క్షుణ్ణంగా పరిశీలన చేయడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యమని జిల్లా గ్రామ పంచాయితీ అధికారి లలితా బాయి తెలిపారు. ఈకమిటీలో సీడీపీవోతో పాటు జిల్లా అడిట్ అఫీసర్, సీనియర్ అడిటర్లు మహేశ్వర్‌రెడ్డి, రాఘవేంద్ర, డిప్యూటి ఎంపీడిఓ బాలాంజనేయులు, పంచాయితీ కార్యదర్శి ఆశ్విన్‌కుమార్, డీజీపీవో కార్యాలయం నుండి ఇతర సిబ్బంది ఈకమిటీలో సభ్యులుగా ఉంటారని ఆమె తెలిపారు. అలాగే పది పనిదినాల గడువులో గత నాలుగు సంవత ్సరాలకు సంవత ్సరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించనున్నామని క్యాష్ బుక్కులు, బిల్లులు, వోచర్‌లు, పారిశుధ్య కార్మికుల వేతనాలు 15వ ఆర్థిక సంఘం ఇతర నిధుల ఖర్చుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని ఫిర్యాదులో పేర్కొన్న అంశాలతో పాటు రికార్డుల్లో కనిపించే ఇతర అనుమానస్పద లావాదేవిలపై దృష్టిపెడతామని ప్రస్తుతం రికార్డుల పరిశీలన ప్రారంభమయిందని విచారణ పూర్తి అయ్యాక కమిటీ తమ నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని కలెక్టర్ ద్వారా ఈ నివేదికను పంచాయితీరాజ్ కమిషనర్‌కు అందుతుందని ఆమె తెలిపారు. నిధుల దుర్వినియోగం నిజమేనని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి అధికారులు సిద్ధంగా ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే జైలుకే

**కోవెలకుంట్ల, ఆగష్టు 6, ప్రభాతవార్త ః**



మద్యం సేవించి రోడ్ల వెంట విచ్చలవిడిగా వాహనాలు నడిపితే శిక్షలు కఠినంగా ఉంటాయని జరిమానతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని సిఐ హనుమంతు నాయక్ అన్నారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 7 గంటల వరకు నాలుగు రోడ్ల కూడలి వద్ద డ్రంక అండ్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఇందులోమద్యం సేవించి మోటార్ బైక్‌లు నడుపుతున్న దాదాపు 50 మందిని అదుపులోకి తీసుకొని వారికి జరిమానాలు విధించారు. అలాగే రికార్డులు లేని మోటార్‌బైక్‌లను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిఐ మాట్లాడుతూ మద్యం తాగి మోటార్‌బైక్‌లు నాలుగు చ క్రవాహనాలు ఏది నడిపినా జరిమానతో పాటు కోర్టులో హాజరుపరచడం జరుగుతుందని ఆయన చెప్పారు. అలాగేచిన్నపిల్లలు కూడ వాహనాలు నడపరాదని అలా నడపడం వల్ల ప్రమాదాలు జరుగు తాయన్నారు. తల్లిదండ్రులు చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలని సిఐ కోరారు.

# మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

**పాములపాడు రూరల్, ఆగష్టు 6, ప్రభాతవార్త ః**



మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారంమండలంలోని ఎర్రగూడురు గ్రామంలో ఎస్ఐ సురేష్‌బాబు అధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. సిఐ మాట్లాడుతూ అమా ్మయిలు కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళల అత్యవసర సమయాల్లో 100, 112కు డయల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. సైబర్‌నేరాలు జరిగినట్లయితే 1930కి డయల్ చేసి వెంటనే తమ సమాచారాన్ని పోలీసులకు తెలియపరచాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు పెట్టుకోవడం ద్వారా దొంగతనాలు, తదితర నేరాలను త్వరగాచేధించేందుకు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో పాములపాడు పోలీస్ సిబ ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణుల అభివృద్ధి

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 6, ప్రభాతవార్త ః**



ఈరోజు క్యాబినెట్ సమావేశంలో మన నాయి బ్రాహ్మణులకు సంబంధించిన సెల్యూన్ షాపులకు ఉచిత విద్యుత్తును 150200 యూనిట్లు పెంచుతూ క్యాబినెట్ ఆమోదం తెలపడం జరిగింది, ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ గారు మాట్లాడుతూ నాడు నాయి బ్రాహ్మణ కళాకారులకు సంబంధించి డోలు,సునాయి, శృతి సంబంధించిన పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం సర్కులర్ విడుదల చేయడం, మరియు దేవాదాయ శాఖలో పాలకమండలి సభ్యులుగా అవకాశం కలిపించడం నేడు నాయి బ్రాహ్మణ సెల్యూన్ షాపులకు ఉచిత విద్యుత్తును 150200 యూనిట్లు పెంచుతూ జీవో నెంబర్15 ఆమోదం తెలుపుతూ క్యాబినెట్లో తీర్మానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని , నాయి బ్రాహ్మణ అభివృద్ధికి కృషి చేస్తున్న గౌరవనీయులైన శ్రీ .సీఎం. నారా చంద్రబాబు నాయుడు సార్ గారికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి నఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విజయకుమార్ మరియు నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు, కూటమి ప్రభుత్వం వెంటనే నాయి బ్రాహ్మణులు ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలు, శీను, వెంకటేష్ ,రాజేష్, రమణ, రాజన్న పాల్గొన్నారు.

# కడపలో జరిగే మహాసభలను జయప్రదం చేయండి

**కొలిమిగుండ్ల, ఆగష్టు 6, ప్రభాతవార్త ః**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఏఐటియుసి కన్ ్వనర్ వడ్డె మహేష్ కడపలో 30, 31న జరగబోయే రాష్ట్ర మహా సభలను కొలిమిగుండ్ల మండలంలో ఉన్నటువంటి ఆశా వర్కర్లలందరు తప్పక ఈ మహాసభకు హాజరుకావాలని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. భారతదేశంలో మాతశిశు మరణాలను తగ్గించాలనే ధ్యేయంతో కేంద్ర ఆరోగ్యమిషన్‌లో భాగంగా ఆశాకార్యకర్తల వ్యవస్థను ఏర్పాటుచేసింది. గర్భవతులను గుర్తించడం, వారి ఆరోగ్యం కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి తెలియజేయడంతో పాటు గ్రామాల్లో అంటురోగాలు రాకుండా నివారణ చర్యలను ప్రచారం చేయడం ఇతర ప్రభుత్వ కార్యకలాపాలన్నింటిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లె పనులన్నింటిని ఆశాకార్యకర్తలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. వీరి జీత భత్యాల కోసం పోరాడే ఏఐటియుసి అనుబంధ మూడవ రాష్ట్ర మహాసభలను ఆశా వర్కర్లు విజయవంతం చేయాలని కోరారు.

# తల్లిపాలతోనే పిల్లకు ఆరోగ్యం

**గోనెగండ్ల, ఆగస్టు 6, ప్రభాతవార్త :**



తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణఆరోగ్యం వస్తుందని ప్రభుత్వ వైద్యురాలు రంగారవళి,సీడీపీవో సప్తనిషాబేగం అన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్స వాలను ఆగస్టు 7వ తేది వరకు ప్రతి గ్రామంలో ఆంగన్‌వాడీ కేంద్రాలలో జరుపుకున్నారు.అందులో బాగంగా మండల కేంద్రమైన గోనెగండ్ల ఐసీడీఎస్ కార్యాలయం నందు బుధవారం తల్లిపాల వారోత్స వాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ వర్కర్‌లు హజరాయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల అవశ్యకతను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు రాధ,సుచరిత,సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు మొదటి టీకా

**వెల్దుర్తి, ఆగస్టు 6, ప్రభాతవార్త :**



తల్లిపాలే శిశువుకు మొదటి టీకా అని సిడిపిఓ లూక్ అన్నారు.మండలంలోని రామళ్లకోట సెక్టార్ పరిధిలోని పుల్లగుమ్మి, క్రిష్ణాపురం గ్రామాల్లో బుధవారం తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లూక్, సూపర్ వైజర్లు శ్రీదేవి, సరస్వతి, పద్మావతిలతో కలిసి ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్స వాల కార్యక్రమంలో పాల్గొని తల్లులకు,బాలింతలకు తల్లిపాల గురించి వివరిం చారు. అనంతరం గ్రామనాయకులు మురసాని వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా పోషకాహారా లను బాలింతలు, గర్భిణీలకు, తల్లులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్ వాడీటీచరు ఆదిలక్ష్మీ, సులోచన, శిరీష, ఆయాలు, ఆశాకార్యకర్తలు, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేలో పంట నమోదు చేసుకోవాలి

**గోనెగండ్ల, ఆగస్టు 6, ప్రభాతవార్త :**



ఖరీఫ్ సీజన్‌ల్ సాగు చేసుకున్న పంటలను ప్రతి రైతు తప్పని సరిగా డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేసుకోవాలని ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, ఏవో హేమలత కోరారు. బుధవారం వారు మండలంలోని పలు గ్రామాలలో పంటను పరి శీలించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ-పంటల యాప్‌లో రైతులు సాగు చేసుకున్న పంటలను నమోదు చేసుకోవడం ద్వార ప్రభుత్వం అందించే అన్ని వ్యవసాయ పథకాలకు అర్హత పొందుతారన్నారు. అన్నదాత సుఖీభవ, పంటబీమా, వడ్డీలేని రుణాలు, కొనుగోలు కేంద్రాలలో పంటల ఉత్పత్తుల అమ్మకాలకు అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. కావున రైతులు ఆయా గ్రామాలలోని రైతుల సేవకేంద్రాలను సంప్రదించి డీజీటల్ క్రాప్‌లో పంట నమోదు చేసుకోవాలని కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

: వైద్యులు, సిబ్బంది రోజువారి విధులలో తప్పనిసరిగా హాజరు కావాలి
: రైతులు అవసరం మేరకు యూరియా వినియోగించాలి
: అధిక ధరకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్



**నంద్యాల, ఆగష్టు 6, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం గోస్పాడు మండల కేంద్రంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైతు సేవ కేంద్రం, ప్రైవేటు ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఎంత మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు ? ఎన్ని డెలివరీ కేసులు నమోదు అయ్యాయి ? ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా లేదా ? గడువు తేది ముగిసిన ఔషధాలను ఏం చేస్తున్నారు అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయం అందిస్తారనే ధీమాతో ప్రజలు ఆసుపత్రులకు వస్తారని, ఆ మేరకు పీహెచ్సీ లో మెరుగైన వైద్యం అందించాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అవ్వడం శ్రేయస్కరం అనే విషయం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఎక్కువ శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అందుకు అవసరమైన సిబ్బంది కొరత ఉంటే కూడా భర్తీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం వైద్య చికిత్స కోసం వచ్చిన వారితో కూడా కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఏ సమస్యతో ఆసుపత్రికి వచ్చార, వైద్యులు బాగా చూస్తున్నారా, వైద్య సేవలు ఎలా ఉన్నాయి, టెస్టులు ఇక్కడే నిర్వహిస్తున్నారా లేదా తదితర అంశాలలో వచ్చిన పేషంట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడికి సమీపంలోని రైతు సేవ కేంద్రాన్ని పరిశీలించారు. ఎంత మేర రైతుల పొలాలు రైతు సేవా కేంద్రంలో నమోదు అయ్యాయి, రైతులందరికి ఈ పంట నమోదు, రైతుల ఈకెవైసి పూర్తి చేశారా, ఎంత విస్తీర్ణం పూర్తి చేశారు, ఇంకా ఎంత చేయాల్సి ఉంది, యూరియా లభ్యత ఎంత మేర ఉంది, ఇంకా అదనంగా ఎంత మేర యూరియా అవసరం అనే విషయాలను రైతు సేవా కేంద్రం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రైతులకు పంటలకు సరిపడా యూరియా మాత్రమే వినియోగించేలా అవగాహన కల్పించాలని తద్వారా భూసారం తగ్గకుండా పంటకు సరిపడా దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎంపీడీవో పీహెచ్సీ వైద్యులు సిబ్బంది, ఆర్ఎస్కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు చర్యలు తీసుకోకపోతే ఎలా..: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



**ఆదోని ఆగస్టు 6 ప్రభాతవార్త :** వర్షం కారణంగా జలమయమైన రోడ్లను పరిశీలన చేస్తున్న సందర్భంగా మున్సిపల్ అధికారులు వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకోకపోతే ఇలాంటి భయంకరమైన పరిస్థితులు పునరావృతం అవుతాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ వర్షం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని చాలా కాలనీలో ఇళ్లలోకి నీరు చేరాయని వాటిని తొలగించేందుకు మునిసిపల్ అధికారులు శ్రామికులను తయారు చేసి ఉంచారని ఇబ్బంది పడుతున్న ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే వెంటనే అధికారులు స్పందించి ఇళ్లలోని నీటిని బయటికి తోడేసేందుకు రెడీగా ఉన్నారని దయచేసి ప్రజలు ఇలాంటి కార్యక్రమాన్ని ఉపయోగ్నిచుకోవాలన్నారు, అలాగే ఇళ్లలోకి నీరు చేరడం వల్ల రేషన్ పాడైపోయిన వారికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామని అలాగే పూర్తిగా ఇల్లు పడిపోయిన వారికి హౌసింగ్ అధికారులతో మాట్లాడి ఇల్లు నిర్మించేందుకు వారితో సమావేశం అవుతామని తెలియజేశారు, ఆదోని పాత ఓవర్ బ్రిడ్జ్ మీద అనేక రకాల రిపేర్లు ఉన్నాయని గుంతలు పడిపోవడం అలాగే పక్క గోడలు పడిపోయి ఉండడం లాంటి పరిస్థితులున్నాయని దీని స్థానంలో కొత్త బ్రిడ్జి ప్రతిపాదనకు 86 కోట్లు అవసరమవుతాయని ఈ విషయాన్ని కేంద్ర మంత్రులతో మాట్లాడతానని అంతలోపు ఆదోనిలో కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ ను పూర్తి చేసి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా అటువైపు వెళితే అప్పుడు ఈ బ్రిడ్జిని నిర్మించడానికి అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ సత్య నారాయణ,డి ఈ లు రామూర్తి,గోపీనాథ్,ఆర్ అండ్ బీ అధికారులు, ఎన్ హెచ్ అధికారులు పాల్గొన్నారు

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి



**ఆళ్లగడ్డ, ఆగష్టు 6, ప్రభాతవార్తః** ముఖ్యమం త్రి సహాయ నిధి కింద సిఎం నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ బుధవారం తమ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు పంపిణి చేశారు. 20 మంది బాధిత కుటుంబాలకు రూ.9,50,000ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న వారు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, సిఎం నారా చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాటుసారా తయారీ స్థావరంపై దాడులు

- 250 లీటర్ల బెల్లంఊట ధ్వంసం
- 25 లీటర్ల నాటుసారా స్వాధీనం : ఎక్సైజ్ సీఐ సైదుల్



**ఆదోనిటౌన్, ఆగస్టు06, ప్రభాతవార్త;** ప్రతిసారీ నాటుసారా తయారు చేసి పట్టుబడిన వారిపై పీడీ యాక్టు ద్వారా కేసు నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేయిస్తామని ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్ హెచ్చరించారు. బుధవారం నవోదయం 2.0లో భాగంగా ఆదోని పట్టణంలోనిఅఫసారాళ్ల కొండల్లో నాటుసారా స్థావరంపై ఎక్సైజ్ పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్, ఆదోని సివిల్ పోలీసులు దాడుల చేశారు. ఈ దాడుల్లో 250 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసి, 25 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఆదోని పట్టణంలోని వాల్మీకి నగర్కు చెందిన బోయ మురళిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినా, కర్ణాటక మద్యం అమ్మినా, సరఫరా చేసినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఎన్ని కేసులు నమోదు చేసినా మార్పు రాకపోతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేస్తామని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు.

# టిడిపి యువ అధినేతకు గుర్తుగా సేవ కార్యక్రమాలు

: ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ, బాలింత మహిళలకు బ్రెడ్లు, పండ్లు పంపిణి
: వై.యుగంధర్రెడ్డికి అభిమానం చాటుతున్న యువకులు



**ఆత్మకూరు,ఆగస్టు06,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి పార్టీలో అందరిని ఆశీస్సులతో యువ నాయకత్వంగా ముందుకు వెళ్తూన్న వై.యుగందర్రెడ్డి యువ నాయకత్వానికి గుర్తుగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో టిడిపి యువకులు ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన యూనిట్ ఇంచార్జ్ సొంపల్లె వెంకట్రావు, పట్టణానికి చెందని సొమురెడ్డిలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో యువ నాయకత్వంగా ముందుకు వెళ్తూన్నామని అన్నారు. టిడిపి పార్టీలో యువతకు ఆదర్శంగా నిలచిన యుగంధర్రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు సందిఫ్, శ్రావణ్, గర్భిణీ మహిళలు, తదితరులు పాల్గోన్నారు.

# హుళగుంద - కర్నూలు బస్ సర్వీసును పునరుద్ధరించాలి

: రాయలసీమ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు వినతిని అందించిన చిన్నహ్యాట శేషగిరి



**హుళగుంద ఆగస్టు 6, ప్రభాతవార్త :** రాహుళగుంద మండలానికి గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నటువంటి "హుళగుందకర్నూల్ మరియు కర్నూల్హుళగుంద" బస్సు సర్వీసును గత కొన్ని రోజులుగా అర్ధాంతరంగా నిలిపివేయడం జరిగిందని కాగా జిల్లాలోని మారుమూల ప్రాంతమైన హుళగుంద వాసులకు విద్యా, వైద్య, ఉపాధిరీత్య కర్నూలు జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి ఒకే ఒక్క రవాణా మార్గమైన "హుళగుందకర్నూల్ మరియు కర్నూల్హుళగుంద" బస్సు సర్వీసును ఉన్నపళంగా నిలిపివేయడంతో మండల ప్రజలు మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుండటంతో పాటుగా మండలంలోని సులువాయి గ్రామ ప్రజలు,విద్యార్థులు మరియు రైతులు తమ పంటల అమ్మకాలకు వ్యవసాయ అవసరాలకు వ్యాపారాలకు విద్యా, వైద్య, ఉపాధిల కొరకు మండల కేంద్రానికి చేరుకోవడానికి బస్సు సర్వీసు లేక ప్రమాదకరమైన వాహనాల్లో ప్రయాణిస్తూ నానా ఇబ్బందులకు గురవుతు నరకయాతన అనుభవిస్తున్నారని ప్రజా అవసరాలు మరియు ఇబ్బందులను గూర్చి క్షుణ్ణంగా వివరిస్తూ బుధవారం నాడు టిడిపి సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి, టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, మాజీ కన్వీనర్ దుర్గయ్య తదితరుల బృందం రాయలసీమ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు గారికి తమ అభ్యర్థనతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ఖాదర్ బాషా, బుడగ జంగాల లక్ష్మన్న, కురవ మల్లికార్జున ఎల్లార్తి చిదానంద, మార్లమడికి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహం పై అనుమానాలు - చట్టాన్ని దాటేసిన పెద్దలు?

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 6 ప్రభాతవార్త** కర్నూలు నగరంలోని గణేష్ నగర్కు చెందిన 27 ఏళ్ల యువకుడు, టీవీ9 కాలనీలో నివసిస్తున్న 16 ఏళ్ల బాలికతో బాల్యవివాహానికి సన్నాహాలు చేస్తున్నట్టు వచ్చిన సమాచారంపై జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారుల చర్యలు గమనార్హంగా మారాయి.సమాచారం అందిన వెంటనే బాలిక, అబ్బాయి తల్లిదండ్రులను పిలిపించిన జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారులు - బాలికకు 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకముందే పెళ్లి చేయడం చట్ట విరుద్ధమని కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్యవివాహాలు వలన భవిష్యత్తులో తలెత్తే సమస్యలు, వైవాహిక జీవితంలో కలగబోయే అనర్థాలపై అవగాహన కల్పించినట్లు తెలిసింది.అయితే, ఈ హెచ్చరికలను పెడచెవిన పెట్టిన తల్లిదండ్రులు గత వారం రహస్యంగా పెళ్లి జరిపినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ యంత్రాంగం జాప్యం చేయడం, అనుమానాస్పద రీతిలో వ్యవహరించడం పట్ల అధికారుల అండదండలతోనే మీరు ధైర్యం చేసి పెళ్లి చేశారా లేక మరి ఏ ఇతర వ్యక్తుల ద్వారా ఈ ధైర్యం చేశారా అనేది ప్రశ్నార్థకంగా ఉందిబాల్యవివాహంపై ముందుగానే సమాచారం ఉన్నప్పటికీ పూర్తి సమాచారం సేకరించి పెళ్లిని అడ్డుకోవడంలో చైల్డ్ లైన్, డిసిపిఒ, సంబంధిత అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది. మరీ ముఖ్యంగా ఈ వివాహానికి ఒక మహిళా అడ్వకేట్ సహకరించిందన్న ఆరోపణలు తీవ్రంగా మారుతున్నాయి. చట్ట పరిజ్ఞానం ఉన్న వ్యక్తి ఇలా నిబంధనలను ఉల్లంఘించి వివాహానికి ఆధారంగా మారడం ఆందోళన కలిగిస్తోంది.డిసిపిఒ శారద స్పందన: "మాకు పెళ్లికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చాం. వారు ఖిపెళ్లిని వాయిదా వేస్తాముఖి అని చెప్పారని తెలిపారు. కానీ పెళ్లి జరిగిన విషయమై ఎటువంటి సమాచారం మాకు అందలేదు. ఈ అంశంపై విచారణ జరిపిస్తాము. నిజంగా పెళ్లి జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవు. అలాగే ఈ వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు.ఇటువంటి సంఘటనలు మరోసారి జరగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాల్యవివాహాలపై నిఘా ముమ్మరం చేయడంతో పాటు, చట్టాన్ని అమలు చేయడంలో అధికారుల అప్రమత్తత చాలా అవసరం

# కంటి ఆపరేషన్ రోగులకు ఉచితంగా.. మందులు పంపిణి

**ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 06 ప్రభాతవార్త:** జూలై నెలలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 70 ఉచిత కంటి ఆపరేషన్లు జరిగినట్లు, వారికి ఆర్కే కంటి హాస్పిటల్ డాక్టర్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కంటి ఆపరేషన్ రోగులకు ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్పీ ఎంఎన్.భార్గవి, పట్టణ సిఐ శ్రీనువాసులు హజరై వారు మాట్లాడుతూ ఆర్కే హాస్పిటల్ లో దాదాపు 20 సంవత్సరాలుగా సేవలందిస్తూ..ఒకటిన్నర సంవత్సరంలో ఎన్టీ ఆర్ వైద్య సేవ ద్వారా 700 ఉచిత కంటి ఆపరేషన్లు చేయటం హర్షించదగ్గ విషయం. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారు. కంటి చూపు ఉంటే ఎక్కడికైనా వెళ్లోచ్చు, పనులు చేసుకోవచ్చు. చూపు లేకపోతే అంధకారం, కంటిచూపు లేని వాళ్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో వాళ్లు పడుతున్న కష్టాలు చూస్తే మనసు చలించిపోతుందన్నారు. నేను కూడా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తిని అని అనేక సూచనలు ఇవ్వడంతో పాటు ఇక ముందు రోజుల్లో కూడా మంచి సేవలు అందించాలని, ఇలాంటి వైద్యులు అందుబాటులో ఉన్నందుకు చాలా అదృష్టమన్నారు.




పట్టణ సిఐ శ్రీనువాసులు మాట్లాడుతూ డాక్టర్ ఆపరేషన్ చేసిన తరువాత మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవి తూచా తప్పకుండా పాటించాలని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితులు బాగా లేవు, అవసరమైన ఫోన్ కాల్స్ వస్తే వాటిని లిఫ్ట్ చెయ్యవద్దని, నమ్మవద్దని సైబర్ నేరాలు ఎక్కువగా ఉన్నాయి కనుక అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డాక్టర్.హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఒకటిన్నర సంవత్సర కాలంలో 700 ఉచిత కంటి ఆపరేషన్లు జరిగాయని, ఇప్పటి వరకు ఎలాంటి సమస్య రాలేదని, పరిమితంగా ఆపరేషన్లు చేసి ఏ ఒక్కరికి ఫెయిల్ కాకుండా ప్రతి ఒక్కరికి చూపు వచ్చే విధంగా ఆపరేషన్లు చేయడంతో అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ నటరాజ్ రెడ్డి, కార్యదర్శి సుధాకర్ రావు, డాక్టర్ గణేష్, మేనేజింగ్ డైరెక్టర్ అనురాధ, రాజేంద్ర ప్రసాద్, కమలమ్మ, హాస్పిటల్ సిబ్బంది ఆనందరావు, శివ, కుమార్, లక్ష్మీ, శాంతి, రఘు, ఇస్మాయిల్, హీరావతి, సౌజన్య తదితరులు పాల్గోన్నారు.

# వైసీపీ పార్టీలో రాష్ట్ర స్థాయిలో కుందూరు శివారెడ్డి కీలక పాత్ర

: వైసీపీ పార్టీలో త్వరలో వరించనున్న క్రియాశీకల పదవి..!
: శ్రీశైలం నియోజకవర్గంలో వైసీపీ పార్టీలో క్యాడర్తో రాజకీయం
: రాష్ట్రంలోనే తనదైన శైలిలో రాజకీయాలు



**ఆత్మకూరు, ఆగస్టు 06 ప్రభాతవార్త :** రాష్ట్ర రాజకీయాల్లో శ్రీశైలం నియోజవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు, సీనియర్ వైసిపి పార్టీ కుందూరు శివ రెడ్డి కీలక పాత్ర వహిస్తున్నారు. శ్రీశైల నియోజకవర్గంలో వైసిపి పార్టీ బలోపేతానికి, కార్యకర్తలు నాయకుల మధ్యలో ఉంటూ పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేసే విధంగా కృషి చేస్తున్నారు నంద్యాల జిల్లాలోని ఓ నియోజకవర్గంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుందూరు శివారెడ్డిని ఆప్యాయంగా అభిమానంగా ఎక్కడ ఉన్న మంచితనంగా పార్టీలో విలువతో కూడిన రాజకీయాలు చేస్తున్న కుందూరు శివారెడ్డి పలకరించడం అందరి నేతల్లో ఆదర్శంగా నిలిచారు .. వైసిపి రాజకీయాలలో శ్రీశైలం నియోజకవర్గం లో సీనియర్ వైసీపీ పార్టీ నాయకుడిగా ముందడుగు వేస్తున్నారు. అంకుటిత దీక్ష, క్రమశిక్షణ, తోపాటు పార్టీ క్యాడర్ కాపాడుకుంటూ విలువతో కూడిన రాజకీయాన్ని కొనసాగిస్తున్నారు పార్టీలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ.. అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక రాజకీయాలు కొనసాగిస్తూ రాష్ట్రంలోనే తనదైన శైలిలో కుందూరు శివారెడ్డి రాజకీయాలు కొనసాగిస్తున్నారుఅంతేకాక నియోజకవర్గంలో వైసిపి పార్టీకి పార్టీకి యువతేజం పెంపొందించేందుకు పెద్దఎత్తున యువతను ప్రోత్సహిస్తున్నారు. అందుకు నిదర్శనమే గతంలో శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలంలో ఓ కుటుంబాన్ని పరామర్శించే క్రమంలో కుందూరు శివారెడ్డి ని పిల్చుకొని మాజీ ముఖ్యమంత్రి తన కారులో ఎక్కించుకొని ముఖాముఖి గా నియోజకవర్గంలో జరిగిన పార్టీ విషయాలు చర్చించుకున్నారు ప్రజల అందరి ముందు కారులో ఎక్కించుకోవడంతో వైసిపి పార్టీలో క్రమశిక్షణ, పట్టుదల, నమ్మకస్తుడైన కుందూరు శివారెడ్డికి వైసీపీ పార్టీలో త్వరలోనే రాష్ట్ర స్థాయిలో క్రియాశీలక పదవి వరించనుందనే ఊహాగానాలకు మాజీ ముఖ్యమంత్రి తో జరిగిన చర్చలు మరింత బలాన్ని చేకూరించింది. శ్రీశైలం నియోజకవర్గ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చిన కుందూరు శివారెడ్డి అనాటి నుంచి నేటి వరకు ఎన్ని ఒడి దుడుకులు ఏదైనా ప్రత్యర్థులకు లొంగక నిజమైన నమ్మకస్తుడిగా పార్టీ కోసం పని చేస్తూ నియోజకవర్గంలో కొనసాగుతున్నారు. వైసీపీ పార్టీలో అందరితో సమానంగా విలువ ఇవ్వడంపై తనతో సమానమైన గౌరవ మర్యాదలను కల్పిస్తుండడం పట్ల యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ బలోపేతానికి, మాజీ ముఖ్యమంత్రి ఆదేశాలను పాటిస్తూ ప్రతి కార్యకర్తకు తప్పక గొప్ప స్థానం లభిస్తుందన్న దానికి ఇదే నిదర్శనం నిలిచారు. వైసిపి పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కుందూరు శివారెడ్డి కొనసాగుతున్నారు పార్టీ అధిష్ఠానం పెద్దల ఆశీస్సులతో రాష్ట్రంలో మరింత క్రియాశీలక పాత్ర కుందూరు శివారెడ్డి పోషించనున్నారు.

# మధ్యవర్తిత్వం పై మధ్యవర్తిత్వ న్యాయవాదులతో సమీక్ష సమావేశం



**కర్నూలు ఆగస్టు ప్రభాతవార్త ప్రతినిధి:** సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి గారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గారు బుధవారం నాడు కర్నూలు న్యాయ సేవ సదన్ నందు మధ్య వర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులతో మధ్యవర్తిత్వ కేసుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మధ్యవర్తిత్వం ద్వారా వీలైనంత ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలని న్యాయవాదులకు సూచించారు. ఈ మీడియేషన్ ప్రక్రియ లో న్యాయవాదుల సహాయ సహకారాలు ఉంటే కేసులు ఎక్కువగా పరిష్కారమైతాయని తెలిపారు. ఈ సమావేశంలో మీడియేషన్ శిక్షణ పొందిన న్యాయవాదులు పాల్గొన్నారు.

# ముచ్చిగిరిలో టిడిపి కి షాక్ ..!

: 20 టీడీపీ కుటుంబాలు వైసీపీలో చేరిక



**పెద్దకడబూరు ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండల పరిధిలో ముచ్చిగిరి గ్రామంలో టిడిపి పార్టీకి షాక్ తగిలింది. గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు బోయ తాయప్ప బోయ శివ రెడ్డి బోయ గోవిందు రంగస్వామి రామాంజి నాగరాజు గురురాజు రంగస్వామి వీరితోపాటు మరో 20 కుటుంబాలు వైసిపిలో చేరారు బుధవారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నివాసంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి మండల కన్వీనర్ బాపురం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు టిడిపి కార్యకర్తలకు ప్రదీప్ రెడ్డి వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వైసిపిలో చేరిన కార్యకర్తలు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న పేద ప్రజలకు ఏమి చేయలేదని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు మోసం చేయడంతో వైసీపీ పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు వైసిపి పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని పార్టీ సిద్ధాంతాలకు కూడా కట్టుబడి ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో ముచ్చిగిరి సర్పంచ్ హనుమంతు నాగప్ప సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆలూరులో అన్నా క్యాంటీన్ నిర్మాణానికి స్థల పరిశీలన

- అన్నా క్యాంటీన్ ఏర్పాటుతో పేదల ఆకలి తీరుతుంది
- ఆలూరు టీడీపీ ఇన్చార్జి వీరభద్రగౌడ్



**ఆలూరు, ఆగస్టు06, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన ఆలూరులో అన్నా క్యాంటీన్ నిర్మాణానికి బుధవారం ఆలూరు టీడీపీ ఇన్చార్జి వీరభద్రగౌడ్ స్థల పరిశీలన చేశరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రకాశం పార్కు ఓహెచ్ఆర్ వాటర్ ట్యాంకు వద్ద అన్న క్యాంటీన్ నిర్మాణానికి గురువారం భూమిపూజ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఎంతో సదుద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందన్నారు. అన్నా క్యాంటీన్ ఏర్పాటుతో పేదల ఆకలి తీరుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈయన వెంట ప్రజారోగ్య డీఈ వెంటకేశ్వర్లు, ఏఈఈలు వినోద్, మహేష్, నాగశేఖర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రాయ్నగర్లో శరవేగంగా పూడిక తీత పనులు

- మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రాయ్నగర్ ప్రజలు

**ఆదోనిలీగల్, ఆగస్టు06, ప్రభాతవార్త;** ఈనెల 5న ఆదోని పట్టణంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రాయ్నగర్లఓ ప్రజల ఇళ్లల్లోకి భారీగా వరదనీరు చేరాయి. అక్కడు న్న భారీ డ్రెయినేజీ పేరుకుపోయింది. తక్షణమే స్పందించిన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డి కాలనీలో ఇంటింటిని సందర్శించి పరామర్శించారు. కాలనీలో భారీ డ్రెయినేజీలు పూడిక తీతకు సహకారమందించారు. తన సొంత నిధులతో జేసీబీని పెట్టి పనులు చేయిస్తున్నట్లు వైసీపీ నాయకులు తెలిపారు. తమ కాలనీ ప్రజలకు అండదండగా ఉన్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డికి, ఎమ్మెల్సీ డా.మధుసూదన్లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, రాష్ట్ర అంగనన్ఆడీ నేత శ్రీలక్ష్మి, ఈరన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.